## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న ఎస్పీ వెంకటేశ్వర్లు

నారాయణపేట, అక్టోబర్ 4: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఉన్నత ఉద్యోగుల ఫొటోలు డీపీలుగా పెట్టుకొని కింది స్థాయి సిబ్బందిని డబ్బులు అడుగుతుంటారన్నారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌లు ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుంటే మీ అనుమతి లేకుండానే వ్యక్తిగత వివరాలన్నీ యాప్ వారు తీసుకుంటారని, లోన్ తిరిగి కట్టని పక్షంలో వేధింపులకు గురి చేస్తారన్నారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదన్నారు. లాటరీ వచ్చిందని, గిఫ్ట్ వచ్చిందని, కేవైసీ అప్‌డేట్ చేయాలని చెప్పే నేరగాళ్లను నమ్మరాదన్నారు. సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## శాస్త్రీయ దృక్పథంగల ప్రాజెక్టులు చేయాలి

● డీఈవో అబ్దుల్‌ఘని


సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అబ్దుల్‌ఘని

నారాయణపేట రూరల్, అక్టోబర్4: ఈనెల చివరి వారంలో నిర్వహించే 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు శాస్త్రీయ దృక్పథంగల ప్రాజెక్టులు తయారు చేసి తీసుకురావాలని డీఈవో అబ్దుల్‌ఘని సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాలలో బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్‌పై ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ, సాంకేతిక, సృజనాత్మకమైన ప్రయోగాలను తయారు చేయించాలన్నారు. డీఎస్‌వో భానుప్రకాశ్ మాట్లాడుతూ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులను తెచ్చి ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, ఎస్‌వో శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, సీవీరామన్ సైన్స్ కన్వీనర్ కనకప్ప, మహేశ్‌కుమార్, ఆర్పీలు మల్లేశ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 4: జిల్లా కేంద్రంలో ఈనెల 6న నిర్వహించనున్న ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన ర్యాలీకి జిల్లాలోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు కోరారు. బుధవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైక్ ర్యాలీతో పాటు జీపీ శెట్టి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళన సభ ఉంటుందన్నారు. అదేవిధంగా ఈనెల 8న హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా నాయకులు భీమయ్య, లక్ష్మీకాంత్, హన్మంతు, రాజు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడలో...**

ధన్వాడ, అక్టోబర్ 4 : జిల్లా కేంద్రంలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీరిటి నర్సింహులునాయుడు కోరారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ముదిరాజ్ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్‌లు 500 బైక్‌లతో ర్యాలీగా తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గౌని శ్రీనివాసులు, ఆనంద్, కృష్ణయ్య, బాలస్వామి, దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న సర్కార్

●ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 4: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి అనుబంధ ఉపాధ్యాయ సంఘం లేదని, అలాగే పీఆర్‌టీయూ టీఎస్‌కు ఎలాంటి రాజకీయ పార్టీతో అనుబంధం లేదన్నారు. కావున ఒకరికొకరు సహకారం అందించుకుంటూ విద్యారంగాభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గతంలో సమగ్ర శిక్షఅభియాన్ ఉద్యోగుల కోరిక మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 30శాతం పీఆర్సీ వర్తించేలా కృషి చేశామన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగిందన్నారు. మనఊరు –మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాకు మెడికల్, అగ్రికల్చర్ కళాశాలలను తెచ్చామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులను చూడలేదన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, డీఐఈవో సుదర్శన్‌రావు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయాలి

● రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న భీమయ్యగౌడ్

దామరగిద్ద, అక్టోబర్ 4: అభివృద్ధిని చూసి ఓటు వేయాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి, బాపన్‌పల్లి, విఠలాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మండల కేంద్రం నుంచి ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాల భవనాలను నిర్మించారన్నారు. కానుకుర్తి, క్యాతన్‌పల్లి గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి గ్రామంలో రైతుల అవసరం మేర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారన్నారు. అభివృద్ధి పనులతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందించారన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో అభివృద్ధి పనుల కొనసాగాలంటే మళ్లీ ఎమ్మెల్యేగా ఎస్ఆర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, తిప్పన్న, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

### నేడు దళిత బంధుపై

## అవగాహన సదస్సు

ధన్వాడ, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని ధన్వాడ కన్వెన్షన్‌హాల్‌లో గురువారం దళిత బంధు పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సదస్సుకు మండలంలోని ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె విరమణ

నారాయణపేట టౌన్, అక్టోబర్ 4: తమ సమస్యలను పరిష్కరించాలంటూ 24 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు మంత్రులు ఇచ్చిన హామీతో సమ్మె విరమించినట్లు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలరాం బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీలకు పీఆర్సీ వర్తింప చేయడంతో పాటు 24 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# బహిరంగ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

నర్వ అక్టోబర్ 4: మక్తల్ పట్టణంలో నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రగతి నివేదన సభకు మండలంలోని నర్వ, లంకాల, రాంపూర్, కుమార్ లింగంపల్లి, యాంకి, పెద్దకడ్మూర్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, ఎల్లంపల్లి, కల్వాల, సీపూర్, కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి, జక్కన్నపల్లి, రాయికోడ్, రాజుపల్లి, పాతర్‌చేడ్, జంగం రెడ్డిపల్లి, ఉందెకోడ్ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఎంపీపీ జయరాములు శెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాశ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు దండు అయన్న, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**ఊట్కూర్ నుంచి..**

ఊట్కూర్, అక్టోబర్ 4: మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభకు ఊట్కూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు రెండు వేల మందికి పైగా ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. తిప్రాస్‌పల్లి, అమీన్‌పూర్, ఓబ్లాపూర్, పగిడిమర్రి, కొల్లూరు, మల్లేపల్లి, బిజ్వారం, కొత్తపల్లి, పాతపల్లి, పులిమామిడి, ఎడవెల్లి, చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల వైపు నుంచి వాహనాలు ఊట్కూర్ మీదుగా మక్తల్ సభకు వెళ్లడంతో పేట మక్తల్ ప్రధాన రహదారి వాహనాలతో కిక్కిరిసింది. సభకు తరలి వెళ్లిన వారిలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**కృష్ణ మండలం నుంచి..**

కృష్ణ, అక్టోబర్ 4 : మంత్రి హరీశ్‌రావు సభకు కృష్ణ మండలం నుంచి వేలాది మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అంజనమ్మపాటిల్, ఎంపీపీ పూర్ణిమా మెక టిర్‌డ్డిపాటిల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌పాటిల్, ప్రధాన కార్యదర్శి మోనేశ్ సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివప్ప, మండల యువనాయకుడు శివారాజ్‌పాటిల్ , మండలంలోని అన్నిగ్రామాల సర్పంచులు, ఎపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### తరలొచ్చిన జనం

మక్తల్ అర్బన్, అక్టోబర్4: మక్తల్ పట్టణంలో నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు సభకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డులతో పాటు నియోజక వర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. దీంతో పట్టణం జనంతో కిటకిటలాడింది.


ఊట్కూర్ నుంచి బీఆర్‌ఎస్ నాయకుల బైక్‌ర్యాలీ


ఊట్కూర్ నుంచి తరలి వెళ్తున్న ప్రజాప్రతినిధులు


మక్తల్ పట్టణం నుంచి సభకు వెళ్తున్న మహిళలు